VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 01 అక్టోబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 55

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## ధైర్యంగా ఉండండి... అండగా నిలుస్తాం

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

2లో

- విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- నిజామాబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి







3లో

## అడ్డూఅదుపులేని బంగారం ధరలు

తులం ధర మరో మూడువేలు పెరుగుదల



3లో

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి



2లో

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్



2లో

## లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం

చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 150కిపైగా నామినేషన్లు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. 3 గంటల తర్వాత నుంచి గేటు లోపల ఉన్నవారికే నామినేషన్ వేసేందుకు అనుతిస్తున్నారు. దాఖలైన నామినేషన్లను రేపటి నుంచి ఆర్వో సాయిరాం పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు.

## గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు



నిజామాబాద్: గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. పోలీసులపై దాడి క్రమంలో ఈ ఘటన జరిగిందన్నారు. రియాజ్ మృతి గురించి సీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఉదయం ఆసుపత్రిలో నిందితుడు రియాజ్ గొడవ చేశాడు. ఆసుపత్రిలో అద్దం పగలకొట్టి అందరిపై తిరగబడ్డాడు. విధుల్లో ఉన్న ఆసుపత్రి సిబ్బంది, పోలీసులపై రియాజ్ తిరగబడ్డాడు. గోల చేస్తున్న రియాజ్‌ను బెడ్‌పై పడుకోబెట్టే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్ దగ్గరున్న తుపాకీ లాక్కుని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడు. తుపాకీ కింద పడేయాలని ఆర్ఐ హెచ్చరించినా రియాజ్ వినలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై ఆర్ఐ కాల్పులు జరిపారు. ఆర్ఐ కాల్పులు జరపగానే రియాజ్ నేలపై పడిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నాం అని సాయి చైతన్య తెలిపారు. రియాజ్ తిరుగుబాటు తత్వానికి కానిస్టేబుల్ ప్రమోద్ హత్యే నిదర్శనమన్నారు. అతను మామూలు నేరస్థుడు కాదన్నారు.



2లో

## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది

గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా

ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్

ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ

దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు.



2లో

# బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్

ముగిసిన నామినేషన్ల పర్వం

150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు.

రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మార్పు వైపు తీసుకెళ్లే పాలన కోసం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎంతో కీలకమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. దీపక్‌రెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, భాజపా శాసనసభాపక్షనేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, కొమరయ్య, నాయకులు చింతల రామచంద్రారెడ్డి, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా



## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

హైదరాబాద్: జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు
కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

హైదరాబాద్: పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు.



ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన ప్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి. సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్
కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు.



## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

**హైదరాబాద్:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం
పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు.

# ధైర్యంగా ఉండండి... అండగా నిలుస్తాం.

**రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి.**

**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీజీపీ.**

**పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత.**

**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పీ.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 21**

: ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల






చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా %-% ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశా రు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభు త్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీ సు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

**ఆసిఫ్ కు హెూంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

కాగా, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హెూంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హెూంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హెూంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు.
2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం




అమరావతి:కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ గారు
డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

అమరావతి: నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

వేగుచుక్క

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి.

## సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్, సీ.పీ.

## విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు.



కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,







**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 21 :**

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్ ఐ.జీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ.జీ, కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విరామం లేకుండా అనునిత్యం, ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే పోలీసు వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు సజావుగా ఉన్నప్పుడే సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే సాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఎలాంటి విపత్తు సంభవించినా, ముందుగా స్పందించేది పోలీసులేనని గుర్తు చేశారు. పండుగలు, వీ.వీ.ఐ.పీల పర్యటనలు ఇలా ఏ రకంగా చూసినా పోలీసులు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమైనవని కలెక్టర్ శ్లాఘించారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డిసిపి ( ఎ. ఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సిసిఎస్, ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, సీఐలు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

## తులం ధర మరో మూడువేలు పెరుగుదల



హైదరాబాద్: దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

### ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు

# హత్యకేసు విచారణ

అమరావతి: నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు.

# డిప్యూటీ సిఎం డికెతో కిరణ్ మజుందార్ షా భేటీ

## మేనల్లుడి వివాహానికి ఆహ్వానం అదచేత

బెంగళూరు: భారత సిలికాన్ వ్యాలీగా అభివర్ణించే బెంగళూరులో రోడ్ల దుస్థితిపై పారిశ్రామికవేత్తల విమర్శలు, నేతల వ్యంగ్యాస్త్రాలతో ఇటీవల కర్ణాటకలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగళవారం భేటీ అయ్యారు. ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వచ్చిన కిరణ్ మజుందార్ షా.. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి ఆయనను కూడా పెళ్లికి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్‌తో భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికి ఈ సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై ఆమెతో చర్చించి నట్లు డీకే వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చన్నారు. అందుకోసం నిధులు కూడా ఇస్తామన్నారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆమెకు పలువురు పారిశ్రామికవేత్తలు మద్దతుగా నిలిచారు. సమస్యకు పరిష్కారం వెతకడం మాని రాజకీయాలు చేస్తున్నారంటూ హర్ష్ గొయెంకా అసహనం వ్యక్తంచేశారు. బెంగళూరు కోసం గళమెత్తే వారిపై దాడులు చేసే ట్రెండ్ సరికాదని, దాన్ని మానుకోవాలని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

# తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

## ఎన్నుకున్న జపాన్ పార్లమెంట్

టోక్యో: జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచికి ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ- జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి



ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి

ప్రజలకు దీపావళి శుభాకాంల్లో మోడీ ప్రస్తావన

న్యూఢిల్లీ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# దేశాయి బీడీ యజమాన్యం "ఆర్థిక దోపిడి" ని ఐక్యంగా ఎండగడదాం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**




**రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్, సీపీఐ(ఎం. ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్.**

**రోజుకు సుమారు రూ" 7 లక్షల వరకు చట్ట విరుద్ధ వసూళ్లపై ఆగ్రహం.**

**ఐక్య ఉద్యమాలతో దోపిడీని అడ్డుకుంటామని పలు సంఘాల నేతల వెల్లడి.**







దేశాయి బీడీ యజమాన్యం కార్మికుల నుండి వెయ్యి బీడీలకు రూ" 10 చొప్పున చట్ట విరుద్ధంగా చేస్తున్న "ఆర్థిక దోపిడి" ని ఐక్యంగా ఎండగడదాం అని రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్, సీపీఐ(ఎం. ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ తో పాటు పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కంపెనీ పరిధిలో 70 వేల కార్మికుల వరకు ఉండగా, రోజుకు రూ" 7 లక్షలు, ఏడాదికి సుమారు రూ" 8 కోట్ల రూపాయల వరకు వసూళ్ల పాల్పడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేశాయి బ్రదర్స్ యాజమాన్యం ఇన్ లీగల్ గా వేయి బీడీలకు రూ" 10 వసూళ్లు, బలవంతంగా తినుబండరాలను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ, దేశాయి యజమాన్యం చట్ట వ్యతిరేకంగా కార్మికులను ఆర్థికంగా 10 రూపాయల చొప్పున, కోట్ల రూపాయల డబ్బును దోపిడీ చేయడం దారుణం అన్నారు. బీడీ పరిశ్రమలో బీడీ కార్మికులతో తినుబండారాలను అమ్మడం ఏ కార్మిక చట్టాలు దేశాయ్ యజమాన్యంకు అనుమతించాయని వారు ప్రశ్నించారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దోపిడి చేస్తామంటే సహించేది లేదని అన్నారు. దేశాయి యజమాన్యమే కాకుండా ఏ బీడీ కంపెనీ అయినా కార్మికులపై తమ వక్ర బుద్ధి ప్రదర్శించి ఆర్థిక దోపిడికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు, కార్మిక శాఖ మంత్రి, లేబర్ కమిషనర్ కు పిర్యాదు చేసి, దేశాయి బ్రదర్స్ ఆర్థికంగా దోచుకున్న డబ్బులు తిరిగి చెల్లించే లాగా చర్యలు తీసుకుంటామన్నారు.

**కామ్ గర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఏఎస్.పోశెట్టి మాట్లాడుతూ,**
దేశాయ్ యాజమాన్యం తమ చట్టవ్యతిరేక ఆర్థిక దోపిడీని మానుకోవాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని యాజమాన్యం గత పదేళ్లుగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. ప్రపంచంలో ఏ రంగంలో లేని విధంగా తక్కువ పడ్డ ముడిసరుకులు తుట్టి నింపడం కేవలం బీడీ పరిశ్రమలోనే చూస్తున్నమన్నారు. ఇప్పటికైనా దేశాయి యజమాన్యం తమ అడ్డదారిలో చేస్తున్న దోపిడీని నిలిపివేయాలని, పది సంవత్సరాలనుండి చేసిన వేయికి 10 రూ. తిరిగి కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

**మాజీజడ్పీ చైర్మన్ విఠల్ రావు మాట్లాడుతూ,**
దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను దోచుకోవడం చట్టావిరుద్ధాం అని, వెంటనే అన్నిరకాల దోపిడీని ఆపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూసిఐ జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తేన్న కార్యక్రమంకు అధ్యక్షత వహించగా, ఏఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. రామకృష్ణ, ఏఐయుకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, రైతు జేఏసి నాయకులు యాదగౌడ్, టీయూసిఐ ప్రధానకార్యదర్శి ఆర్. రమేష్, ఉపాధ్యక్షులు వి. సత్తేవ్వ, కె. రాజేశ్వర్ లు ప్రసంగించారు.

# మంచాల ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీ పూజలు.


**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:**



మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మంచాల జ్ఞానేందర్ మాట్లాడుతూ, అందరి జీవితాల్లో వెలుగులు రావాలని, లక్ష్మీ దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు. ఈ సందర్భంగా బంధువులకు మిత్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల శ్రీలక్ష్మి, శరణ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ స్నేహితుడు చనిపోయాడని ఆత్మహత్య.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**



ప్రాణ స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వ్యక్తి మనస్తానికి గురై, ఆత్మహత్య చేసుకున్నాడు ఓ వ్యక్తి. ఈ ఘటన కామారెడ్డి జిల్లా, భిక్కనూరు మండలం, జంగంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. గ్రామానికి చెందిన భూమయ్య స్నేహితుడు మంగలి నర్సింహులు దీపావళి పండుగ రోజు కృష్ణ మందిర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలియగానే తన తోటి స్నేహితుడు భూమయ్య మనస్థాపానికి గురయ్యాడు. దీనితో మద్యం సేవించి పొలం వద్దకు వెళ్లి వస్తానని వెళ్ళి, అక్కడ చెట్టుకు ఉరేసుకున్నాడు. ఈ భూమయ్య బార్య పిరుదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# నలంద స్కూల్లో ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్ష.

**వేగుచుక్క న్యూస్,ఆర్మూర్**





పట్టణంలోని మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్లో 4వ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఈ అభ్యాస్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐఐటి అండ్ ఒలంపియాడ్ కు సంబంధించిన ఆర్యబట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్ష నిర్వహించారు. తరగతికి ఐదుగురు విద్యార్థుల చొప్పున 60 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. ఈ సందర్భంగా నలంద యాజమాన్యం, ప్రసాద్ , సాగర్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ అభ్యాస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఐటి అండ్ ఒలంపియాడ్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పరీక్షల వలన విద్యార్థులకు సైన్స్, ఇంగ్లీష్, మ్యాథ్స్ మరియు మెంటల్ ఎబిలిటీ లో విద్యార్థులకు భవిష్యత్తులో జేఈఈ మెయిన్స్, ఐఐటి అడ్వాన్స్ మరియు ఎంసెట్ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఇట్టి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఐఐటి అండ్ ఒలంపియాడ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులైన రాజశ్రీ, శ్వేతా, శివ, షాకీర్ ఆధ్వర్యంలో ఆర్యబట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్షలు నిర్వహించారు.

# అమరుల త్యాగ ఫలితమే నేటి శాంతి, సౌభ్రాతృత్వం.





**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**పోలీస్ అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం.**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.**

**ఘనంగా పోలీస్ అమర వీరుల దినోత్సవం.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి**



పోలీస్ అమర వీరుల త్యాగ ఫలితమే నేటి శాంతి, సౌభ్రాతృత్వం అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 7 మంది పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో పోలీస్ అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ,**
"సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవనీ అన్నారు. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. "అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది" అని చెప్పారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది %-% అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్, బి. సైదులు అమరులయ్యారని ఎస్పీ తెలిపారు.

పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ 21 నుండి 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి , ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణయ్యను కలిసిన జిల్లా బీసీ చైర్మన్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్**



: తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ మంగళవారం కలిశారు. హైదరాబాద్ లోని నల్లకుంటలోగల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి, నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ పక్షాన సన్మానించడం జరిగింది. ఈ నెల 18న నిర్వహించిన తెలంగాణ బంద్ విజయవంతం విషయమై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. భవిష్యత్తులో చేపట్టబోయే బీసీ ఉద్యమ కార్యాచరణను వివరించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం కోసం జరుగుతున్న రిజర్వేషన్ల పోరాటంలో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉందని, అఖిలపక్ష పార్టీల, ప్రజా, బీసీ, కుల, ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతుతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు బీసీ బంద్ లో పాల్గొన్నారని, రాష్టానికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. నిజామాబాద్ బీసీ జేఏసీ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కృష్ణయ్య, రాబోయే ఉద్యమ రోజుల్లో నిజామాబాద్ వస్తానని, అక్కడే నిరసనల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కార్యదర్శి సుభాష్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !



హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగిమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీక

రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి.

# విజయాన్ని సూచించే వేడుక "దీపావళి".

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**





చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించే వేడుక దీపావళి పండుగ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో, ప్రతి హృదయాన్ని ఆశతో నింపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. వ్యాపారాభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజల సంక్షేమం ఈ పండుగతో మరింతగా వృద్ధి చెందాలి" అని తెలిపారు. "శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో వెలిగించిన దీపాలతో ప్రారంభమైన ఈ పండుగ, చెడుపై మంచి గెలుపు అనే సందేశాన్ని ఈ పండుగ తరతరాలుగా మనకు అందిస్తుంది," అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.